భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

16, డిసెంబర్ 2025, మంగళవారం | భారత్ సమాచార్

# పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించాలి: కలెక్టర్



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా**: జిల్లాలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం శివంపేట మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీరు, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతితో సహా అన్ని సౌకర్యాలను కల్పించారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, చెక్ లిస్టు ఆధారంగా సామాగ్రిని జాగ్రత్తగా పరిశీలించుకోవాలని ఉద్యోగులను కలెక్టర్ ఆదేశించారు. ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, అధికారులు తదితరులు పాల్గొన్నారు

© 2025 Bharath Samachar